# అభినవ సక్కుబాయి

ఆ బిడ్డ పుట్టిన ఆరునెలలకే, తండ్రి పరమపదంచేరుకున్నాడు, తండ్రిగండానపుట్టింది, నష్టజాతకురాలు యేనుగంత తండ్రిఒక్కరోజులో హరీమన్నాడు అన్నారు అప్పటినించే అభిమానపడి, యేడవదు నవ్వదు. పాలు పోస్తేనేగాని తాగదు ఆకలికియేడవదు. పారాడటం, పాకటం, నడకావచ్చినా, నోట్లో వేలేసుకుని చీకుతూ, మరిగాళేసుకుని కూచుని చూస్తూ వుంటే కోతిలాగా యెలాచూస్తున్నదో, కోతిపిల్లలాగా వున్నది కూచుంటే! అనేవారు,

మూడోయేడురాగానే పనినేర్చింది తో మి న గి న్నె లు చెంబులూ పళ్ళేలూ ఒక్కొక్కటీ తెచ్చి యింట్లోపెట్టేది, అన్నాల వేళకాగానే పళ్ళేలూ, గ్లాసులూ వుంచి మంచినీళ్ళు గ్లాసుల్లో పోసేది అన్నాలయాక, మళ్ళా ఒక్కొక్కటీ తీసికెళ్ళి దొడ్లోతోమే చోటపెట్టేది. మెతుకులు యేరి. కుడితొట్టిలో పడేసివచ్చి నీళ్ళు పోసినేల్తుడిచేది నాలుగోయెడురాగానే ఆవుదూడను పొదుగు నించిలాగి గుంజచుట్టూతా తాడు తిప్పుతూ తిరిగి, తాడుకొస పట్టుకునేది తల్లి ఆవుకాళ్ళకి బంధం వేసిపాలు తీసి కిందవుంచితే రెండోగిన్నె అందించేది. పాలు తీసుకుని తల్లి యింట్లోకివెళ్ళాక దూడతాడు విప్పివదిలేసేది ఆరోయేడురాగానే కళ్ళాపిచల్లటం ముగ్గెట్టటం నేర్చింది అవుడగ్గర శుభ్రంచేయటం, కసవుతట్టలో కెత్తి కూరపాదులకు యెరువు వేయటం, ఆవదగ్గర తడినేలమీద బూడిదచల్లి అవుకి గడ్డివేయటం చూసేది రాత్రుళ్లు గూడాలేచి, ఆవతొక్కిన గడ్డ నెట్టేసి మంచిగడ్డివేసేది. అవు పొడిచేదిగాదు, పిల్లను నాకేది,

పలకాబలపం పట్టుకుని, పరికిణీణీ చొక్కా వేసుకుని, ప్రైమరీస్కూల్‌కి నడిచింది పేరున మోదు చేయాల్సివచ్చింది తగరం రాముడు అనే డ్రిల్లు టీచరు తీసికెళ్లి బళ్లో చేర్పించింది గనక, హెడ్‌మిస్ట్రెస్ అడిగి నప్పుడు,

దీనిపేరు సక్కుబాయి. మేడమ్! అన్నది.

తోటిపిల్లలు యింటి కెళ్లలేక గొడ్లూ వాహనాలువస్తే తొల గటంరాక భయపడి యేడుస్తుంటే, సక్కుతను సాయంగావుండి ఫుట్ పాత్ మీద నడిపిస్తూ వాళ్ళ సంచీలు గూడా తనతలకే వేలాడదీసి వారిని వాళ్లయిళ్ళ వద్దదింపి వారిసంచీయిచ్చేసేది

ఇంతసేపెక్కడ తిరుగుతున్నావు? ఇప్పటి నించే పెత్త నాలకెళ్ళటం నేరుస్తున్నావా? అన అక్క సక్కుబుగ్గలు పిండేది నక్కుచేతులోని రంగు బలపం మేష్టరమ్మ యిచ్చింది లాక్కు నేది సంచీలోని చాక్‌పీస్ ముక్కలు లాక్కునేది తల్లిపని చేసు కుంటూ యీవిచిత్రంచూసి నవ్వేది.

ప్రైమరీ స్కూలునించి స్నేహశీలి అనేబిరుదు రాసిచ్చి మేష్టరమ్మ ముద్దుపెట్టి, పాసైనావు అని పంపగాసెకండరీ స్కూల్లోకి నడిచింది సక్కు,

దోలోవ గుడివున్నది. తోటిపిల్లలు పిలిస్తే గుళ్లోకెళ్ళి ప్రసాదం అందుకుని, కళ్లకద్దుకుని, తీర్థం నెత్తినచల్లుకుని, నోట్లోపోసుకుని, ప్రసాదం తిని యింటికి చేరేది దొడ్డిలో బావిలో పుడికతీయటమనేదిలేక ఒట్టిపోతే, వీధికొళాయివద్ద నీళ్లు పట్టి తేవాలి ఇంట్లోకి సరుకులు కిరాణాతేవాలి ఇంట్లో పని అందుకో వాలి దానితో హైనిహానిగా మార్కులొచ్చేవి.

సక్కు భక్తురాలనే పేరుతో ఆడపిల్లల హైస్కూల్లోకి వడిచింద అక్కపిల్లల్నీ అన్న పిల్లల్నీ ఆడించాలి. బడిలో దింపిరావాలి, మిల్లుకెళ్ళి పిండి మరపట్టించుకు రావాలి రేషన్ షాపుకూ, పరసభరలషాపుకూవెళ్ళి కార్డుమీదిచ్చేవి తేవాలి, అటు కులు దంపటంలో తల్లికిసాయపడాలి. పోనుపోను పనియెక్కువ కాసాగింది.

దీనికి సంబంధం స్థిరపడలేదెందుకనో! ఆనేది తల్లికట్న మివ్వలేమని మూడోసంబంధానికివ్వ నిశ్చయించాలను కుంటుం డగా, జనదివయస్కుడు, బిడ్డల తండ్రి ప్రమాదానికి గురి అయినాడు. తల్లిదిగులు పడింది అమ్మేందుకు భూములు అయి పోయినై. ఉన్నది అద్దెయిల్లు అద్దెయిల్లు అమ్మితే నేరమౌను గనక తల్లి యిరుగు పొరుగులకు సాయపడుతూ పనియెక్కువై గుండెపోటుకు గురిఅయింది.

దాంతో సక్కు అభినవ సక్కుబాయిగా చెలామణి అయింది.

నీకింక మొగుడురాడు. పెళ్లిగాదు.నీకర్మ అంతే. నష్ట జాతకురాలివి, నీళ్లుతోడితేవాలి పిండి విసరాలి పిండిదంపాలి. దౌర్భాగ్యురాలిగతి అంతే అనేది అక్క సక్కు మొహాన చేతు లుంచుకునేది.

దానితో నీకెందుకే సక్కూ దానిమతి సరిగాలేదు, సరిగా వుంటే అన్నం తినకుండా అన్నిరోజులుండగలూ రాత్రిళ్లు నిద్రపోదు. తిన్నదంటే యింట్లోవున్న అన్నమంతా తినేస్తుంది. వుతికిందంటే యింటోవున్న గుడ్డలన్నీ వుతికేస్తుంది నీళ్లు పార

బోయకు అంటే వినిపించుకోదు. ఊరంతాతిరిగి అందరితో తగూవడి, కొంపమీదికి కోట్లాటలు తెస్తుంది. వెళ్లకే అంటే వినదు అవచ్చినవాళ్లేవరో అప్పుతెచ్చింది తీర్చమంటారు, బావుందీ ఇదిచాలక దీని మెగుడూ. తగ్గతాళం కొయ్యమేళం మంచంమీదున్న తల్లి నవ్వుతుంది.

కొళాయినీళ్లురాకపోతే, మంచినీళ్ల బావికెళ్లి నీళ్లు తోడి తేవాలి, అక్కతోడుకునె వాళ్ళు, తోడుకోనివ్వక, గిలక వదలక నించోబెట్టి. చివరికెలాగైతేనేం గిలక వదిలి, తాడుతీకుని తోడుకో, అనివెళ్తారు.

దేవునికి మొక్కుతావుగా. పాటలుపాడుతావు మీదొడ్లో బావివున్నది. దేవునివచ్చి పూడికతీయమను నీళ్లు మంచినీళ్లై మీబావిలోని వూటలున్నాయి పో. అని నవ్వుతారు.

నక్కు నిశ్చలంగా చూసింది, అర్ధరాత్రి బావిలో వొడ్డున కూచుని, "వరాకా! కరుణాసాగరా! వల్కవే వినలేవా?" అనే పాడేదిరోజూ ఓరోజు పొద్దున్నే జనం పోగైనారు. ఆవీధిచివర భాగ్యశాలి లింగరాజున్నాడు, వ్యాపారి. దొంగలుపడి సొమ్మెత్తుకు పోతుంటే వెంటబడ్డాడుట.

మీబావిలో పారేసిపోయినారు, ఆమూటతీయాలి కాసిని నీళ్లున్నాయే ఊబియేమో, అని లబలబలాడుతుంటే, వోనల్లని బలశాలి, ఒంటిమీద చొక్కాలేదు, గుండూ లంగోటా వున్నది. బావిలోకిచూసి,

వేదిగిచూడనా? అన్నాడు.

చూడు చూడు మూటదొరికిందా నీకు డబ్బిస్తా అన్నాడు లింగరాజు.

మోకున్నదా? అన్నాడు నల్లని బలశాలి.

ఉన్నది అని నిలబడివున్న జనం తెచ్చారు.

దాన్నిపై గిలకుకు దూముడివేసి బిగించాడు నల్లనివాడు పారాతట్టా తెమ్మన్నాడు తెచ్చారు. వాటినితాడుతో గిలకమీదదుగా వదలమని, తాడుపట్టుకు జర్రునజారాడు. పారాతట్టా వచ్చాయి. పూడికతీశాడు మట్టిపైకిలాగారు చాలా చివరకి నీళ్లలో సొమ్ముమూట పారకి తాకింది, పైకి తీశాడు మూటతోతో పైకి వచ్చాడు బలశాలి పారాతట్టా పైకిలాగారు నగలమూట యిమ్మని, తీసుకుని, వందరూపానోటు, చొక్కా దోవతీయిచ్చి భుజం తట్టాడు లింగరాజ బలశాలినవ్వుతూ వెళ్ళిపోయాడు అక్కడనిలబడి వినోదంచూస్తున్న సక్కుబాయికి అగుండవాడు నల్లనిబలశాలి విరలుడల్లే కనిపించాడు. నేతులెత్తి మొక్కింది.

అలా సక్కు యేదోపాసుమార్కులతో హైస్కూలు వదిలింది వాళ్ళస్కూలు హెడ్మిస్ట్రెస్, సర్టిపికేట్ వేశికిస్తూ, కాండక్ట్ అనే చోట, యెఫెక్షనేట్ అండ్ ఆనెస్ట్ అనిరాని బుజంతట్టి

సక్కూ! ఇంటర్ చదవాలనుకున్నావా? నవ్వుతూ అడిగింది ఆఫీస్‌రూమ్‌లో నించో బెట్టి.

ఉన్నది అని సక్కు తలవంచుకున్నది.

తమయింట్లో పనిగాక, యిరుగుపొరుగుకి సాయపడటమే గాక, హెడ్‌మిస్ట్రెస్‌కి గూడా హెల్పర్‌గా చేరింది సక్క ఆవిధంగా సామానున్న బండిని యెద్దులాగుతున్నట్టు, జీవితమనేబండిని గమ్యానికి చేర్చాలని లాగసాగింది.

సక్కుబాయి కాలేజీకెళ్తుంటే, ఒకబ్బాయి విశ్వనాథ్ రోజూ చూసేవాడు వారి యిల్లు నాల్గువీధుల ఆవతల అయిదవ వీధిలోవున్నది తల్లిదండ్రులతో చెప్పాడు వాళ్లువచ్చి అడిగి ఒప్పించి పెళ్లి జరిపించారు అత్తారింటికి తీసికెళ్లారు కాని మూడు నెలలతర్వాత నాల్గవనెలలో. విశ్వనాథ్, తీవ్రవాధులతో నెలిమి గలవాడన వారి ఆచూకి చెప్పమని, సాయపడుతున్నాడని నిరూపించి, అరదండాలు వేసి తీసికెళ్లారు రక్షణశాఖవారు, ఐపులేదు అత్తవారు సక్కని తెచ్చి పట్టింటో దిగవిడిచి, మీరే చూసుకోండి, అని వెళ్ళిపోయారు.

ఇంట్లో చిన్నపిల్లలూ, అక్కబావాపిల్లల్ని దిగవిడిచి విదేశం వెళ్లాడు అన్నావదినా పిల్లల్ని వుంచి, పెదజీతం కోసమని గల్ఫ్‌దేశం వెళ్లారు ఇంకో అన్న ఇప్పుడు యింట్లో వున్నాడు కావిలికాస్తాడంతే తల్లి వున్న బలమే వెచ్చిస్తూ బంధువుల యిళ్ల అద్దెలు, వసూల్ చేయటానికి, పొలాల మీది ఐవేజు తేవటానికివెస్తుంది తాము తిరగక్కర్లేదని బంధువులేయేదో యిస్తారు.

సక్కుబాయి వంటచేసి పిల్లలకిపెట్టి, బడికి పంపితాను తిని కాలేజీకెళ్లాలి పైకల్సు పూర్తిచేయాలి. వేవిళ్లూ, వాంతులూ జ్వరం, తలతిరుగుతుంది ఆడపిల్లలకాలేజీయే, నీళ్ళుతోడాలి.

అప్పుడప్పుడో స్నేహితురాలు వచ్చిపోయేవడుతుంది, పిల్లలకి నీళ్ళుపోయాలిగుడ్డలు తొడగాలి వారిగుడ్డలుతకాలి వంటా.

విఠలునిబొమ్మకు దండవేసి దణ్ణంపెట్టి వెళ్ళింది కాలేజీ వది లారు, మెట్లు దిగుతూ తలగి|రున తిరిగిపడి పోయింది ప్రిన్సి పాల్ రుక్మిణమ్మ, లెక్చరర్ రుకుమాబాయీ వచ్చి లేవదీ శారు, వెంటబెట్టు కెళ్ళిడాక్టరమ్మకుచూపారు.

నక్కు తల్లిగాబోతున్నది, ఆరోనెల వెళ్ళ నట్లే మీకు తెలి యదా? అని నవ్వింది రఘు మాయీ.

ఫైనల్స రాయాలే పైకి కనబడలేదే, అనినోటిమీద చెయి వేసుకున్నారు,

ఫరవాలేదు తరవాతే డెలివరీ పరీళకానిస్తుంది అన్నది రఘుమాయీ. ఓపికున్నప్పుడే కాలేజీకి రానక్కూ క్లాస్‌కి అటెండ్ అయితే చాలు. నీవిస్టైన్సెస్ కావు. అటెండెన్స్ వేస్తాము అని ధైర్యం చెప్పింది ప్రిన్సిపాల్ రుక్మిణమ్మ.

తల్లీ, బావాకలిసి అక్కను యింటికి తెచ్చారు అక్కడే వుంచితే బాగుండేంది. మానసిక ఆరోగ్యకేంద్రం వారే అన్నీ చూసేవారు యెందుకు తెచ్చారో తెలియదు. డబ్బుకట్టాలేమో, అక్కనూ చిన్న పిల్లల్ని సాకినట్లేసాకాలి అన్నీ అందించాలి డయట్ చూడాలి.

పక్కూడొడ్లోపని చేస్తూబట్టలారేస్తుండగా, మీదబడెట్లు రోకలిబండ విసిరింది అక్క అన్నం తింటుంటే పళ్ళెక తన్నే సింది పిల్లల్నియేడిపిస్తున్నది అటూ యిటూ వంపుతుంది యేదో తెమ్మంటుంది.

ఒక్కోసారి సక్కుకి యెటన్నా పారిపోఅనిపించేది వంగి పనిచేయలేక వెక్కిరింతలూ. వేళాకోళాలూ, సూటిపోటి మాటలూ, యెత్తిపొడుపులూ భరించలేక యేద్దైనా అనాధ శరణాలయానికి పారిపోవాలనిపించేది పిల్లల్ని యెవరుచూస్తారు? అనుకునేది. శరణాలయంలోనూ పని వుంటుందేమో. అవిశయవడేది.

గొహూ నువ్వు మొగుడొచ్చాడని విర్రవీగితివే సక్కూ! నీ టెక్కుటుదిరిందా? నీమొగుడు విస్పగాడింకరాడు విస్పగాడిని పేల్చి చంపేశారట పోలీసులు సిగ్గయితే వంటలక్క. పని మనిషి, జమాను, భక్తురాలు అన్నీ నువ్వే పూరికేవుండలేక కడుపుతో వున్నా వెందుకూ? పుట్టబోయేవాడూ దుష్టుడే అవుతాడు వాడి నీజైల్లో పెట్టి చిత్రహింసలు పెడతారు అసలునిన్నే పెట్టాలి. మొగుడిసెక్కడ దాచావో చెప్పమని, చావగొట్టి చెవులుమూయాలి, అంటూనే మీదికొచ్చి కొట్టబోయింది జుట్టు పట్టుకున్నది పిల్లలు పెద్దగా యేడ్చి, లాగి దెబ్బలుతిని కింద బడ్డారు. కొంచెం యెదిగిన పిల్లలిద్దరు మానసికరోగిని లాక్కెళ్లారు.

తల్లి వచ్చి సక్కుమీద అరిచింది.

దానిజోలికి వెళ్లద్దని చెపితే గుర్తుంచుకోవేం! యేమన్నావుదాన్ని? పిచ్చిదాని వన్నావా? అలా అంటే మరీ రెచ్చిపోతుంది. పొగడుతూవుంటే నవ్వుతుంది. గుర్తుంచుకో అని వంటింటో కెళ్ళింది తల్లి.

మరో రోజు పల్లలకు తలకు పోస్తున్నది సక్కు ఒళ్లు తుడిచిగుడ్డలేస్తున్నది. కొద్ది దూరంలోనే కర్రిలపొయ్యి నీళ్లు కాగుతున్నాయి. మండే కట్టెతెచ్చి, చీరకుతాకించి, అదిమండ తుంటే చీరకుమంటలులేస్తు టే నవ్వుతూ నిలబడిచూస్తున్నది. పిల్లలు పెద్దగా అరిచారు. ఇరుగుపొరుగు పరుగెత్తుకొచ్చి, చీర నలిపి, చేతులుకాల్చుకుని, మంటలార్పారు. చాపమీదపడుకుని నిద్రపోతున్నది సక్కు రెండు పక్కలా పిల్లలు అనుకుని పడు కుని నిద్రబోతున్నారు. బిందెతో నీళ్లుతెచ్చిపోసింది పిల్లలు అరుస్తూ లేచి దూరంగా పోయారు సక్కులేచి, వాళ్లనుతుడిచి పొడిగుడ్డలేసింది. తాసూ మార్చుకుని తలతుడుచుకుంటున్నది. బావ వచ్చి బిందె యింట్లో పెట్టాడు.

తల్లివచ్చి అరిచింది గదిలోపడుకుని తలుపులేసుకోలేవూ? గంగరావిచెట్టుకింద పడుకోటమేమిటి చోటుఒనట్లూ దానికేమీ తెలియదు. తెలిస్తే యెందుకు పోస్తుంది?

రాత్రి విఠోబాముందు దీపారాధమంచి, పూదొత్తివెలిగించి దణ్ణం పెట్టింది సక్కు రంగా, దీనికంతమెవ్వాడు? అని ఏల అన్నింది విఠోబాపాదాల ముందు,

పైనల్సు వ్రాసి యింటికొచ్చింది.

చిన్నపిల్లల బంధుబలగం వచ్చి. పిల్లలు మాదగ్గరుం టారు. వాళ్ళతల్లి దండ్రులు వచ్చేస్తున్నారు, వాళ్లు దెబ్బలు తినే ఖర్మమేమీ నువ్వు చూస్తూ కూచోటమేమిటి వాతలు పెట్టా లజ్జాటి వారికి రోగం కుదురుతుంది అని అరోజే తీసికెళ్ళి పోయారు.

సక్కుబాయి తలంటి పోసుకుని మంచిబట్టలేసుకుని పూజాద్రవ్యాలు పట్టుకుని విఠోబాగుడికి వెళ్ళింది. మూడు ప్రదక్షిణలు చేసింది విఠోబాముందు నిలబడి, పూజాద్రవ్యాలు కింద వుంచి దణ్ణంబెట్టింది.

విఠోబా! నేనింక యేమీ చేయలేను కుడివేపుడొక్కకింద బిడ్డతల తాకి నెప్పివస్తున్నది వంగి పని చేయలేను అన్నమూ తినలేకపోతున్నాను. నన్ను తీసుకుపో అని తల ఆనించి విఠోబాపాదాలకి దణ్ణంపెట్టింది. కళ్ల కద్దుకున్నది లేచింది.

పూజారి పూజచేసిహారతిచ్చి చూపాడు కళ్లకద్దుకుని దక్షిణవేసింది ప్రసాదం అందుకున్నాది. విష్ణుపాదాలు తలకి తాకించాడు పూజారి.

తీర్థం పుచ్చుకున్నది రూక్మాదేవికి దణ్ణం పెట్టింది. కుంకుమ తీసుకుని బొట్టుపెట్టుకున్నది హుండీలో దక్షిణవేసింది

గుడిమెట్లు దిగి, ప్రహారివదిలి, రాస్తామీదికి వచ్చింది సక్కు, యెదురుగా మొగుడు విశ్వనాథ్! పోదాంరా సక్కూ! నీకోసమేయిక్కడ నిలబడ్డాను. ఇంటికి వెళ్తే గుడికివెళ్లావని చెప్పారు. నేను నిర్దోషినని నన్ను వదిలేశారు మనిషిని పోలినమనిషి వున్నాడన్నారు. అసలు నేరస్తుని నేర్పుగాపట్టారు. నేను వేరే వూళ్లో మంచి ఉద్యోగం సంపాయించాను. అంతావిఠోబా దయ టికెట్లు కొని తెచ్చాను ముందేకొనాలి. కొన్నాను.

ఉద్యోగం చేయబోయే వాళ్లోనాకు యిల్లుయిస్తారు, దీపం, నీళ్లూ ఫ్రీ. నువ్వింకనీళ్లు మొయ్యక్కర్లెదు, పిండి విసరక్కర్లేదు అన్నీ పొట్లాలుగా అమ్ముతారు సూపర్ బజారులో వైద్యం ఫీరి రావోదాం నువ్వింటికెళ్లి శలవు పొందక్కర్లేదు తీసికెళ్లు అని విరోభాతో చెప్పావు తీసి కెళ్టానికే వచ్చాను. అని బుజంమీద చెయ్యేసి తీసికెళ్ళి బండిలో యెక్కించాడు, వారిద్దరూ కాహన్‌పూర్ వెళ్ళిపోయారు

•)•(•